# ప్రజలే మా బలం.. అభివృద్ధే మా ధ్యేయం

- ప్రగతికి పట్టం కట్టండి..
- బాగ్‌అంబర్‌పేటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- కాలేరుకు మద్దతుగా మంత్రి తలసాని ప్రచారం



పాములబస్తీలో కారు గుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి తదితరులు



బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

అంబర్‌పేట, నవంబర్ 8 : సీఎం కేసీఆర్ నాయకత్వంపై కొండంత నమ్మకంతో బీఆర్ఎస్‌కు అండగా నిలుస్తున్న ప్రజలే తమ బలమని, అభివృద్ధే తమ ధ్యేయమని అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, మరోమారు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ అభివృద్ధి నిరోధకులు వస్తున్నారని, వారికి ఓటుతో బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ పరిధిలోని గజానంద్‌గడ్డా, పాములబస్తీ, మందుల బస్తీ, పోచమ్మబస్తీ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ బి.పద్మా వెంకటరెడ్డి, పార్టీ ఎన్నికల సమన్వయకర్త, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఎమ్మెల్యేకు మద్దతుగా రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సైతం ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలను వివరించి ఓటు అడిగారు. జనం అడుగడుగునా మంత్రి తలసాని, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు నీరాజనం పట్టారు. మహిళలు వారికి తిలకం దిద్ది కారు గుర్తుకు ఓటు వేస్తామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరాములుముదిరాజ్, పి.గెల్వయ్య, అఫ్రోజ్‌పటేల్, పి.గిరిధర్‌గౌడ్, కెంచె మహేశ్, అరుణ్‌కుమార్‌రెడ్డి, కనివేట నర్సింగ్‌రావు, మిర్యాల రవీందర్, టి.రమేశ్, ఉప్పు సుధాకర్, శివాజీయాదవ్, జె.బాల్‌రాజు, శ్రీహరి, శేఖర్, శ్రీనివాస్, సునీల్, నవీన్‌యాదవ్, మహిళా నాయకులు భారతిరెడ్డి, కవితారావు, పద్మజముదిరాజ్, ఏకే స్వరూప, అమరావతి, మహేశ్వరి పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత కోట్ల రామకృష్ణ

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన బాగ్‌అంబర్‌పేట డివిజన్‌కు చెందిన కోట్ల రామకృష్ణ బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు శ్రీరాములుముదిరాజ్, పి.గెల్వయ్య, ఎర్రబోలు నర్సింహారెడ్డి, మిర్యాల రవీందర్, కోట్ల సంతోష్, జె.బాల్‌రాజు, శ్రీహరి, సునీల్, బాల్‌రాజు, మహేందర్‌రెడ్డి, బాబు, కె.శ్రీనివాస్, శేఖర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో తెలంగాణ టాప్..

- అంబర్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్



ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతు ప్రకటిస్తున్న బసంత్ అపార్ట్‌మెంట్ మర్వాడీ కమ్యూనిటీ

కాచిగూడ:నవంబర్ 8: తెలంగాణ అభివృద్ధిని చూసి రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ బీఆర్ఎస్‌కు మద్దతు పలుకుతున్నారని బీఆర్ఎస్ అంబర్‌పేట అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం బర్కత్‌పురలోని బసంత్ అపార్ట్‌మెంట్‌లోని 350 మంది మర్వాడీ కమ్యూనిటీ వాసులు కాలేరు వెంకటేశ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కావడంతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని విశ్వసిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజల కోసం పరిపాలన కొనసాగుతున్నదని, సీఎం కేసీఆర్ పాలనదక్షతకు జనం జేజేలు పలుకుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్, ప్రతిభ, సునీల్, యోగేశ్, ప్రణయ్, నర్సింగ్‌యాదవ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



కోట్ల రామకృష్ణకు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే వెంకటేశ్

